క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో మంగళవారం ఎలక్ట్రీషియన్ల మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎలక్ట్రీషియన్ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాసూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా దాసరి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా ఎర్వ విష్ణు్ష్, సహాయకార్యదర్శిగా తంతరపల్లి వినోద్, కోశాధికారిగా కుక్క కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా వనం నర్సింహ, అనందాస్ బాల కృష్ణ, పెండెం రామకృష్ణ, వడ్డేపల్లి సురేశ్, ఇట్టమోని హరినాథ్, వర్కాల దత్తు, మత్రిపాల మహేశ్ ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ మండల కమిటీ నియామకం

భువనగిరి : కాంగ్రెస్ పార్టీ మండల నూతన కమిటీని మంగళవారం మండల కమిటీ అధ్యక్షుడు ఎల్లంల జంగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాశం శివానంద్ ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా చుక్క స్వామి, ఓరుగంటి ఆంజనేయులు గౌడ్, సాయిరెడ్డి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల శ్రీనివాస్, కోట మహేందర్, కార్యదర్శులుగా విఠల్ వెంకటేష్, బోల్లేపల్లి అశోక్, గులాం రసూల్, చిన్నబత్తిని లూర్ధయ, సంయుక్త కార్యదర్శిగా ఉడుత ధనకోటి, గంగాదేవి రవి, పాండు, రాజశేఖర్, రాజులను నియమించారు.

చేనేత సెల్ జిల్లా చైర్మన్‌గా శ్రీనివాస్

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ చేనేత సెల్ జిల్లా చైర్మన్‌గా పట్టణానికి చెందిన గుర్రం శ్రీనివాస్ నేతను నియమిస్తూ మంగళవారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నేత మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

సమయపాలన పాటించాలి

ఆలేరురూరల్ : మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటుకు ఈదులమ్మ గుడి, పోచమ్మగుడి సమీపంలో స్థలం పరిశీలన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవివెంకటేష్, అడెపు భాలస్వామి, వెంకటేష్, కుండె సంపత్, దయ్యాల సంపత్, బాలకిష్ట, ఐలయ్య ఉన్నారు.

ప్రకాశంశర్మ ఆశయసాధనకు కృషిచేయాలి



మాట్లాడుతున్న మాటూరి బాలరాజు

మోత్కూరు : సీపీఎం సీనియర్ నాయకుడు ప్రకాశం శర్మ ఆశయసాధనకు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు అన్నారు. మంగళవారం మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో ప్రకాశంశర్మ 7వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాంధ్ర చంద్రయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎం.నరహరిశర్మ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, వెంకటనర్సు, యాదిరెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రభాకర్, పైళ్ల రాంరెడ్డి, చంద్రయ్య పాల్గొన్నారు.

24న జిల్లాస్థాయి వర్క్‌షాపు

రామన్నపేట : ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణను రూపొందించడానికి ఈ నెల 24న భువనగిరిలో వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ తెలిపారు. మంగళవారం రామన్నపేటలో జరిగిన మండలకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ నాయకులు మేక అశోక్‌రెడ్డి, జెల్లెల పెంటయ్య, వెంకటేశం, వనం ఉపేందర్, బోయిని ఆనంద్, గాదె నరేందర్, వైస్ఎంపీపీ నాగటి ఉపేందర్, కల్లూరి నాగేష్, బాలరాజు, సైదులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

గుండాల : మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన దుద్దుల మారమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బీజేపీ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్ గౌడ్, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్‌లు మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.కార్యక్రమంలో సీహెచ్.నాగయ్య, మల్లయ్య, నర్సింహ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని అనాజీపురం గ్రామంలో తొంట నాగమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య మంగళవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కాప రవి, వెంకన్న, శ్రీనివాస్, సందీప్, మల్లయ్య, రాము, నర్సింగ్ పాల్గొన్నారు.

మొహర్రం పండుగకు ఏర్పాట్లు చేయాలని వినతి

భువనగిరిటౌన్ : ఈ నెల 20నుంచి మొహర్రం నెల ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పీర్ల కొట్టాల వద్ద ఏర్పాట్లు చేయాలని కోరుతూ వక్ఫ్ ప్రొటెక్షన్ కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఎండీ ఇంతియాజ్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పీర్ల కొట్టాల వద్ద శానిటేషన్ పనులు, ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



మాట్లాడుతున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురంలోని రైతు వేదిక వద్ద ఉచిత విద్యుత్‌పై చర్చా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉపసహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, సర్పంచ్ శ్రీహరి, పాండురంగం, ఇంద్రసేనారెడ్డి, చిలువేరు భిక్షం తదితరలున్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన..

రైతు వేదిక వద్ద విద్యుత్‌పై నిర్వహించిన చర్చ వేదిక వద్ద కాంగ్రెస్ నాయకులు ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. రూ.లక్ష రుణమాఫీ చేయాలని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని నినాదాలు చేశారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, నరేందర్, బాలకృష్ణ, యాదయ్య, ప్రజ్ఞానాయక్, చంద్రారెడ్డి, రమేష్‌బాబు తదితరలున్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే ధ్యేయం

చౌటుప్పల్ : చౌటుప్పల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే ధ్యేయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో ఆయన పర్యటించారు. వార్డులో జరుగుతున్న సీసీరోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులను,మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌పై నిర్మిస్తున్న కౌన్సిల్ సమావేశ మందిర నిర్మాణ పనులను పరిశీలించారు. పట్టణ కేంద్రంలోని 09వ వార్డుకు చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ ఆలె నాగరాజు, నాయకులు దండ అరుణ్‌కుమార్, ఊడుగు రమేష్, ఎం.సత్యనారాయణ, తాడూరి శిరీషపరమేష్, మాధవరెడ్డి, బీమిడి రాంరెడ్డి, బుడ్డ మల్లిఖార్జున్, మత్స్య సాగర్, శివ, సంతోష్, సురేష్, జి.నవీన్ ఢిల్లీ మాధవరెడ్డి, రవి పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

వలిగొండ : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి అన్నారు. పంచాయతీ కార్మికుల చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించి విరాళాలు సేకరించారు. తుమ్మల సంజయ్ వీరారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 7,500ల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గరిసె రవి, ఇతాప రాములు, పాలకూర వెంకటేశం, బుచ్చిరెడ్డి, వెంకటేశం, సూరార మధు, వెంకటేశం పాల్గొన్నారు.

తుర్కపల్లి: పంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యక్షుడు స్వామిగౌడ్, శ్రీశైలంచ క్రిష్ణ, శేఖర్, మల్లేశ్, బాలాజీ, ప్రశాంతి, భువనేశ్వరి, ప్రభాకర్, పోచమ్మ, భాగ్యమ్మ, యాదమ్మ, వరమ్మ, ఆంజనేయులు, కిష్టయ్య, ఆశీర్వాద్, మహేశ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెకు ప్రజాసంఘాల నాయకులు ప్రసాదం విష్ణు, కోట రాంచంద్రారెడ్డి, మంచాల మధు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో చాంద్‌పాష, లింగస్వామి, బాబు, భీమయ్య, శంకర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో పెండెం సత్యపాల్, నోముల స్వామి, కూరెల్ల కిష్టయ్య, బోడ రామనర్సయ్య, పత్తెపురం సుధాకర్, నర్సయ్య పాల్గొన్నారు.



తుర్కపల్లి : సమ్మెలో పాల్గొన్న జీపీ కార్మికులు

రామన్నపేట : పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెకు కాంగ్రెస్ నాయకులు సమ్మెకు సంఘీభావం తెలిపారు. పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మేడి రవిచంద్ర, మిర్యాల మల్లేశం, గంపల రామచంద్రారెడి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో మల్లయ్య, శివ, సోమన్న, అవిలయ్య, బీరప్ప, సజ్జు, నర్సింహ పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలి



యాదగిరిగుట్టరూరల్ : మాట్లాడుతున్న ఎంపీపీ చీర శ్రీశైలం

భువనగిరి : ఈ నెల 20న నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ అన్నారు. మంగళవారం బొల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యామిని శృతి, సర్పంచ్ బుచ్చిరెడ్డి, డాక్టర్లు మురళి, కాంచన, రమాదేవి, తులసి, ప్రీతి, అరుణబాయి, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలి ఎంపీపీ చీర శ్రీశైలం అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కారం ప్రభాకర్ రెడ్డి, ఎంఈఓ క్రిష్ణ, డాక్టర్ పావని, సీహెచ్ఓ వెంకటయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : 18 సంవత్సరాలలోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం అన్నారు. ఈ నెల 20న నిర్వహించే నులి పురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమం సన్నాహక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ నాగటి ఉపేందర్, తహసీల్దార్ అశోక్ రెడ్డి, ఎంపీడీఓ జి.జలేందర్‌రెడ్డి, మండల వైద్యాధికారి అశ్వినికుమార్, సీహెచ్ఓ చంద్రకళ, హెచ్ఈఓ గోపాల్, ఎంపీహెచ్ఎ మల్లేశం పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు, నాయకులు

భువనగిరి : మధ్యాహ్న భోజన కార్మికల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదరి ఎండీ ఇమ్రాన్ అన్నారు. మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డీఈఓ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ చేసిన పోరాటం ఫలితంగానే మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచారన్నారు. సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సామల శోభన్ బాబు, జిల్లా కమిటి సభ్యులు సామల భాస్కర్, కృష్ణ, ముతాంజ్‌బేగం, వసంత, బుచ్చమ్మ, మణెమ్మ, లక్ష్మి, అనసూర్య, నిర్మల, పద్మ పాల్గొన్నారు.

గ్రామ స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న హరిశంకర్ గౌడ్

గుండాల : గ్రామ స్థాయిలో బీజేపీని బలోపేతం చేసేందుకు బీజేపీ నాయకులు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని బండకొత్తపల్లి, వస్తాకొండూర్, పెద్దపడిశాల, తుర్కలశాపురం, అంబాల, రామారం గ్రామాల్లో బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలను చైతన్య పరిచి వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండాను ఆలేరు గడ్డపై ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు మరాటి బీరప్ప, రమేష్, సి.హెచ్.నాగయ్య, రవి, నర్సింహ, శేఖర్, రాజు, నరేష్ యాదవ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



భూదాన్‌పోచంపల్లి : చెక్కులు పంపిణీ చేస్తున్న రావుల శేఖర్‌రెడ్డి

భువనగిరి : పట్టణానికి చెందిన 19 మందికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కిష్టయ్య, బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు అజీమోద్దీన్, నర్సింగ్‌నాయక్, నాయకులు ఇట్టబోయిన గోపాల్, రాజు, పాండు, శివ, నగేష్, కందికొండ సహదేవ్, నితీష్, సూరజ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పలు గ్రామాలకు చెందిన 18 మందికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, పాటి సుధాకర్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, చిల్వేరు బాల నర్సింహ, సర్పంచులు పీసర్ల మంజుల మహిపాల్ రెడ్డి, దుర్గం స్వప్న నరేశ్, మట్ట బాలమణిసుదర్శన్, సిర్పంగి స్వాతి వెంకటేశ్, రమావత్ రాములు, ఎంపీటీసీ చిల్లర జంగయ్య, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, చంద్రయాదవ్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన గోర్ల సంతోషికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రవణ్, ఉప సర్పంచ్ ప్రవీణ్‌గౌడ్, సంతోష్ గౌడ్, కొండం రాజు, వెంకటేశం, నర్సింగరావు, నవీన్ పాల్గొన్నారు.

గొల్లకురుమలు ఆర్థికంగా ఎదగాలి

చౌటుప్పల్ : ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న గొర్రెలతో గొల్లకురుమలు ఆర్థికంగా ఎదగాలని జీఎంపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బండారు నర్సింహ, కౌన్సిలర్లు దండ హిమబిందుఅరుణ్‌కుమార్, ఆలె నాగరాజు అన్నారు. పట్టణ కేంద్రంలోని మల్లికార్జున గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార సంఘానికి రెండో విడతలో మంజూరైన 12యూనిట్‌లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నం బాలరాజు, ఆవుల ఏసు, నల్ల పర్వతాలు, మార్గం నర్సింహ్మ, జంగయ్య, బాలరాజు, పెంటయ్య, పక్కీరు, అంజయ్య, యాదమ్మ, పారిజాత, శంకర్ ఉన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న బీర్ల అయిలయ్య

మోటకొండూర్: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటింటికి తాగునీటి క్యాన్లను పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన యువకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెలో పాల్గొని వారికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరబోయిన మల్లేష్‌యాదవ్, పచ్చిమట్ల మదార్‌గౌడ్, గంగపురం మల్లేష్, వీసం వెంకటేశ్వర్లు, శ్రీశైలం, చాడ శశిధర్‌రెడ్డి, భాస్కరుణి రఘునాథరాజు, శీల బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

ఘనంగా మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, ఉప్పలయ్య యాదవ్, యాస ఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, పి. పూర్ణచందర్‌రాజు, వెంకటేష్, సోలిపురం అరుణ, రాజు, భిక్షం, వెంకన్న, బీరప్ప ఉన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్‌వీ నాయకులు మొక్కలు నాటారు. భువనగిరి నుంచి నల్లగొండ వైపు వెళ్తున్న మంత్రి జగదీశ్ రెడ్డి వాహనాన్ని ఆపి ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మందడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం, ఎంపీపీ జ్యోతీబలరాం, శ్రీనివాస్, గుత్తా నర్సింహారెడ్డి, కమ్మంపాటి శ్రీనివాస్, సాయి, అప్పం లక్ష్మీనర్సు, ఉప్పు ప్రకాష్, గౌరిగె నర్సింహ, అంతటి రమేష్, ఎండీ ఆమేర్, నీల దయాకర్, బందెల రాములు, రమేష్, జీఎస్ యాదవ్, గాదె ముకుందం పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, వెంకటేశం, లక్ష్మయ్య, శ్రీహరి, ఇంద్రసేనారెడ్డి, భిక్షం తదితరులు పాల్గొన్నారు. మండలానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మాజీ జెడ్పీటీసీ బోల్ల శివశంకర్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుర్వి యాదయ్యలు మంత్రి జగదీశ్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ఆత్మకూరు(ఎం) : కేక్ కట్ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

అడ్డగూడూరు : మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, ప్రధాన కార్యదర్శి సత్యంగౌడ్, పూలపల్లి జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య, దేవగిరి, అరవింద్ , రమేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో మంగళవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, బి.కళ్యాణ్‌చక్రవర్తి, మార్కెట్ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, రైతు బంధు మండల కోఆర్డినేటర్ కె.సోంమల్లు, నాయకులు కుమారస్వామి, రాజేష్, క్రాంతికుమార్‌రెడ్డి, అనిత, ఇంద్రజ్యోతి, శైలజ, నగేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు. గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో మంత్రి బీఆర్ఎస్ యువజన నాయకులు కూరెళ్ల పరేమష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాలీబాల్, రింగ్‌బాల్, చెస్ బోర్డు, స్కిప్పింగ్ తదితర క్రీడా వస్తువులను బహూకరించారు.



మోత్కూరు : జగదీశ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న శంకరమ్మ

కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మెట నగేష్, ఉపాధ్యాయులు తోట ప్రమీల, జానయ్య, నాయకులు శ్రీను, సైదులు, మహేష్, నరేష్, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన శంకరమ్మ..

తెలంగాణ అమర వీరుడు కాసోజు శ్రీకాంత్‌చారి తల్లి శంకరమ్మ మంగళవారం మంత్రి జగదీశ్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి దంపతులతో కూడిన ఫోటో ఫ్రేమ్‌ను అందజేశారు. ఆమె వెంట కుమారుడు కాసోజు రవి తదితరులు ఉన్నారు.

భువనగిరి : పట్టణానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి రాష్ట్ర మంగళవారం విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డిని హైదరాబాద్‌లోని కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో విద్యుత్ కాంట్రాక్టర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, మాజిద్, పర్వతాలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ మొగలుగాని మల్లేషం మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిశారు. యాదాద్రి లడ్డును ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సీత్లా పండుగ



బొమ్మలరామారం : దేవుని తండాలో పూజలు చేస్తున్న గిరిజనులు



తుర్కపల్లి : రాంపూర్ తండాలో..

బొమ్మలరామారం : మండలంలోని గోవింద్ తండా, వాలు తండా, సీతాతండా, దేవుని తండా, లక్ష్మీ తండా, బూక్యా తండాలలో మంగళవారం సీత్లా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ వస్త్రాలను ధరించి యువతులు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం తండా వాసులు సామూహిక వన భోజనాలకు వెళ్లారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధీరావత్ లింగా నాయక్, ధీరావత్ మంగ్యా నాయక్, నర్సింహ నాయక్, మోహన్ నాయక్, భాస్కర్, రవి నాయక్, దేవేందర్, సూర్య, బాలు, పాండు నాయక్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని రాంపూర్ తండాలో సీత్లా పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామావత్ మంజులమహేందర్‌నాయక్, మాజీ ఎంపీటీసీ బద్దు నాయక్, ఉపసర్పంచ్ సునిత, హీరాలాల్‌నాయక్, బీమ్లానాయక్, సత్రునాయక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి : జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు యంబ నర్సింహులు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్ఎల్ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీ, గూడూరు టోల్‌ప్లాజా వద్ద జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను యూనియన్ పోరాట ఫలితంగానే పరిష్కారమయ్యాయన్నారు. సమావేశంలో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మరాఠి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్, అక్రిడేషన్ కమిటి సభ్యులు వెలిమినేటి జహంగీర్, యూనియన్ సహాయ కార్యదర్శి మాటూరి వెంకటేశ్వర్లు, కందుకూరి సోమయ్య, తాళ్ల భాస్కర్, గుండేటి హరిబాబు, పత్తిపాటి ఆనంద్, జోగు సతీష్, రాయగిరి పాండు, భూపాల్, ప్రభాకర్‌రెడ్డి, ఎండి జమాల్, సుజాయిద్దీన్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక...

ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా కూరెళ్ల మల్లేష్, జిల్లా కమిటీ అధ్యక్షుడిగా భువనగిరి మల్లేశం, ఉపాధ్యక్షులుగా బండారు జగదీష్, గడసందుల నాగరాజు, బింగి బాలరాజు, కండోజు నర్సింహ చారి, రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కట్కమోజు నర్సింహ చారి, సహాయ కార్యదర్శులుగా ఆరె కుమార్, కాపర్తి సైమన్, కుమార్, బైరి విశ్వనాథం, ప్రచార కార్యదర్శి చదురుపల్లి శ్రీ చరణ్, కోశాదికారి నల్ల వేణు, కార్యవర్గ సభ్యులు సుక్క స్వామి, అబ్దుల్ రహమన్, బోల్లేపల్లి కిషన్, ఫిరోజ్, పులిగిల్ల స్వామి, ఇసాక్‌ను ఎన్నుకున్నారు.

కూరగాయల ధరలు తగ్గించాలి

భువనగిరిటౌన్ : కూరగాయాల ధరలు తగ్గించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి భట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరిలో కూరగాయాలు పట్టుకుని నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరలు తగ్గించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో నాగమణి, జ్యోతి, ఎల్లమ్మ, లక్ష్మీబాయ్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

భువనగిరి : పట్టణంలోని బీచ్ మోహల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం 15 మంది విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు ఫక్కీర్ కొండల్‌రెడ్డి, కోశాదికారి మల్లేష్, బుస్సా రమేష్, ఉపేందర్‌రావు, ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులు సైదులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పద్మశాలీలు ఐక్యంగా ఉండాలి

సంస్థాన్ నారాయణపురం: పద్మశాలీలు ఐక్యంగా ఉండాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్, యువజన సంఘం అధ్యక్షుడు దోర్నాల గజేందర్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో పద్మశాలీ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షుడు వీడేం సాయికిషోర్, పున్న స్వామి, కర్నాటి అంజయ్య, నవీన్, బొల్ల అమరేశ్వర్, గంజి అంజయ్య, సంగిశెట్టి నరేష్, నరసింహ పాల్గొన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : ఈనెల 21న ఆలేరులో ఎమ్మార్పీస్ సమీక్షా సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బోయ లింగస్వామి అన్నారు. పట్టణ కేంద్రంలో మంగళవారం జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బొడ్డు శ్రావణ్‌కుమార్, బోదుల గణేష్, ఊదరి యాదగిరి, బోయ ప్రకాష్ పాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

మోత్కూరు : నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలని ఏఓ కల్యాణి స్వప్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఏఈఓలకు అందజేయాలన్నారు.

వృద్ధులకు చేతి కర్రల పంపిణీ

తుర్కపల్లి: మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలోని వృద్ధులకు మంగళవారం డాక్టర్ ఆరుట్ల కమలాదేవి, రామచంద్రరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేతి కర్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీవాణివెంకటేశ్, ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, జక్కుల కిష్టయ్య, భాస్కర్‌యాదవ్,నర్సింహరెడ్డి, పోచయ్య పాల్గొన్నారు.

పాఠశాల విద్యా కమిటీ సమావేశం

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యా కమిటీ సమావేశం మంగళవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు జి.మురళీధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచ్ యాదయ్య, ఉప సర్పంచ్ భగవంత్, విద్యా కమిటీ చైర్మన్ మంజుల, వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి

సంస్థాన్ నారాయణపురం: హరితహారంలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీడీఓ రాములు అన్నారు. మంగళవారం ఉపాధిహామీ పథకంలో ఎఫ్ఏ, పంచాయతీ కార్యదర్శలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమవేశంలో ఎంపీఓ నర్సింహ రావు, ఏపీఓ ప్రశాంతి, ఈసీ లహరి తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

బొమ్మలరామారం : మండలంలోని హాజీపూర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, జిల్లా నాయకులు దాసరి పాండు, శ్రీశైలం, లక్ష్మయ్య, కుమార్, బ్రహ్మాచారి, పున్నమ్మ, రాజు పాల్గొన్నారు.